ప్రజాశక్తి
మంగళవారం 30 డిసెంబర్ 2025
8 పేజీలు
ఎన్‌టిఆర్
కృష్ణా

అకాడమీ స్వర్ణోత్సవ సభలో మైనారిటీ మంత్రి ఫరూక్ తదితరులు

స్వాతంత్రోద్యమాన్ని ప్రభావితం చేసిన 'ఉర్దూ'

● అకాడమీ స్వర్ణోత్సవ సభలో మైనారిటీ మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : ఉర్దూ భాష అందరి భాషని, స్వాతంత్రోద్యమాన్ని సైతం ప్రభావితం చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకను 'సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్' పేరుతో నిర్వహించారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ మహమ్మద్ ఫారుక్ షుబ్లీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ భారతీయ భాషల్లో ఉర్దూ భాషకు ఎంతో చారిత్రాత్మక, విశిష్టత కలిగిన నేపథ్యం ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు, చైతన్యాన్ని నింపేందుకు ఉర్దూ భాష నుండి ఉద్భవించిన నినాదాలు, కవితలు, గేయాలు, పద్యాలు అత్యంత కీలకపాత్ర పోషించాయని గుర్తు చేశారు. ఉద్యమ కాలంలో హస్రత్ మొహాని, రాంప్రసాద్ బిస్మిల్, మహమ్మద్ ఇక్బాల్, గాలిబ్ లాంటి ప్రముఖుల నుండి జాలువారిన ఉర్దూ కవితలు స్వాతంత్ర్య ఉద్యమాన్ని తీవ్ర ప్రభావితం చేశాయన్నారు. భాషలను మాట్లాడకపోయినా, నేర్చుకోకపోయినా అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి పేర్కొన్నారు. ఉర్దూ భాషాభివృద్ధి కోసం 50 సంవత్సరాల క్రితం ప్రత్యేకంగా అకాడమీని స్థాపించి, రెండో అధికార భాషగా గుర్తిస్తూ అమలు చేయడానికి పునాది పడిందని అన్నారు. ఉర్దూ ఒక మతానికి చెందిన భాష కాదని, ముస్లింలే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల్లో సింధీలు, సిక్కులు, హిందువులు కూడా ఎక్కువగా మాట్లాడతారని అన్నారు. ఉర్దూలో భావోద్వేగం, గాంభీర్యం, కవితా సౌందర్యం ఇలాంటి ఎన్నో విశిష్టతలు మిళితమై ఉన్నాయన్నారు. ఉర్దూ భాష 'లాంగ్వేజ్ ఆఫ్ లవ్'గా పిలువబడుతోందన్నారు. ఉర్దూ భాషను మనందరి భాషగా ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉర్దూ పాఠశాలలు, హాస్టళ్లు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, లైబ్రరీలు, పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సభలో ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ మౌలానా, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా, షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్ మాట్లాడారు.

భూ సమస్యలపై రెవెన్యూ క్లీనిక్‌లు

● కలెక్టరేట్, ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రయివేటు భూములు 22ఏ లో చేరడం, భూముల కొలతల్లో హెచ్చుతగ్గులు, పాస్‌బుక్‌లు, అడంగల్‌లో పేర్లు మార్పు, పాస్‌బుక్‌కు ఆధార్ అనుసంధానం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్ద సంఖ్యలో వినతులు వస్తున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించినా భూ సమస్యలు పరిష్కారం కావడంలేదు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలోనూ భూముల సమస్యల పరిస్కారానికి విజ్ఞప్తులు అధిక సంఖ్యలో వస్తున్నాయి. ఈనేపథ్యంలోనే ఈ సమస్య పరిష్కారానికి జిల్లాలో రెవెన్యూ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారు. 26 తహశీల్దార్ కార్యాలయాలు, మూడు ఆర్డీవో కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో మొత్తం జిల్లాలోని 30 ప్రాంతాల్లో ప్రతి సోమవారం ఈ రెవెన్యూ క్లీనిక్‌లను నిర్వహించనున్నారు.

మొదటిసారి 77 వినతులు

మచిలీపట్నం రెవెన్యూ డివిజన్‌లోని బంటుమిల్లి మండలంలో రెండు, గూడూరులో మూడు, నాగాయలంకలో ఒకటి, మచిలీపట్నం నార్త్‌లో ఒకటి, ఘంటసాలలో ఒకటి, చల్లపల్లిలో ఐదు చొప్పున మొత్తం 13 , గుడివాడ డివిజన్‌లోని గన్నవరంలో తొమ్మిది, బాపులపాడులో రెండు... మొత్తం 11, ఉయ్యూరు డివిజన్‌లోని పమిడిముక్కలలో రెండు, కంకిపాడులో ఒకటి, పెనమలూరులో నాలుగు...మొత్తం ఏడు దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా జిల్లా కలెక్టరేట్‌లో 44 దరఖాస్తులు అందాయి. గుడివాడ ఆర్డీవో కారాయలయంలో మరో రెండు అందాయి. జిల్లా వ్యాప్తంగా 77 దరఖాస్తులు వచ్చాయి.

పరిష్కారమే కీలకం

కీలక సమస్యలపై రెవెన్యూ యంత్రాంగం, ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరిస్తోంది. 22 ఏ జాబితా నుంచి ప్రయివేటు భూముల తొలగింపుపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. భూముల రీ సర్వేలో కొలతల వ్యత్యాసాల దరఖాస్తులు అపరిష్కృతంగానే ఉంటున్నాయి. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినా సరైన ఫలితాలు రాలేదు. తాజాగా ఏర్పాటు చేసిన రెవెనూ క్లీనిక్‌ల ద్వారానైనా భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లీనిక్‌లను సద్వినియోగం చేసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్లో ఆయన సోమవారం రెవెన్యూ క్లీనిక్‌ను ప్రారంభించారు. దాని పనితీరును, నిర్వాణణ ప్రక్రియను పరిశీలించారు. ఐదు కౌంటర్లతో ఏర్పాటు చేసిన ఈ క్లీనిక్‌లో దరఖాస్తుల పరిశీలన, సలహాలు, సూచనల విభాగం, 22-ఏ, భూసేకరణ, ఆర్ఒఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్, రీ సర్వే, విస్తీర్ణం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ విభాగాలు ఉన్నాయి. జెసి ఎం నవీన్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కెఆర్ఆర్‌సిఎస్ డిసి శ్రీదేవి, డిప్యూటీ కలెక్టర్ పోతురాజు పాల్గొన్నారు.

క్లీనిక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ డి.కె.బాలాజీ

యూరియాపై నిఘా : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో యూరియా అక్రమ రవాణా, నిల్వలు, పక్కదారి మళ్లింపును అరికట్టేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. యూరియాపై కలెక్టర్ లక్ష్మీశ... ఆర్‌డీవోలు, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 28 వరకు 17,707 టన్నుల యూరియా విక్రయించామన్నారు. వచ్చే మూడు రోజులకు 339 టన్నులు అవసరం కాగా.. 5,236 టన్నులు అందుబాటులో ఉందని చెప్పారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు

● రాత్రిపూట ఫ్లైఓవర్లు మూసివేత

● రోడ్లపై కేక్ కటింగ్‌లు, సంబరాలపై నిషేధం

ప్రజాశక్తి - విజయవాడ : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో విజయవాడ నగరంలో పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు వెల్లడించారు. ఈనెల 31వ తేదీ రాత్రి నగరంలోని బెంజ్ సర్కిల్, కనకదుర్గ ఫ్లైఓవర్‌తో సహా అన్ని ఫ్లైఓవర్లను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిబంధన జనవరి 13వ తేదీ వరకు రాత్రి వేళల్లో అమలులో ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర సంబరాల పేరుతో రోడ్లపైకి వచ్చి కేకులు కట్ చేయడం, బాణసంచా కాల్చడం, గుంపులుగా చేరి హడావుడి చేయడం వంటివి పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత అతివేగంగా వాహనాలు నడపడం, బైక్‌లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం, సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యం సృష్టించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రిపుల్ రైడింగ్ చేసే వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ప్రజలంతా పోలీసులకు సహకరించి, కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో తమ ఇళ్ల వద్దే జరుపుకోవాలని సిపి సూచించారు.

ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఉమ్మడి కృష్ణాజిల్లా ఇంటర్ పాలిటెక్నిక్ రీజనల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 ప్రారంభమైంది. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు శాంతి కపోతాలను గాల్లోకి ఎగరవేశారు. 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఆర్‌జెడి ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జి.వి.రామచంద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.విజయసారథి, డిపార్టెంట్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్

సమస్యలపై రాజీలేని పోరు

● సిఐటియు అండతో వేతనాలు సాధించుకున్న కార్మికులు

సిఐటియు కార్మికులకు తోడు-నీడగా నిలు స్తోంది. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోంది. సిఐటియు నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగా ఎన్‌టిఆర్ జిల్లాలోని కార్మికవర్గం పలు ప్రయోజనాలు పొందింది. కార్మికులను చైతన్య పరుస్తూ, వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ, వాటి పరిష్కారానికి ఎక్కడికక్కడ కార్మికులను ఐక్యం చేస్తూ పోరాడుతోంది. కార్మికులకు అండగా నిలుస్తోంది.



ప్రత్యేక కథనం 5లో

డైరీని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ

ఎపి మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎపి మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ డైరీని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ సోమవారం అమరావతిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ అనూరాధ, జెడిలు మూర్తి, రవీంద్రబాబు, యూనియన్ అధ్యక్షులు నాగనరసింహారావు, ప్రధాన కార్యదర్శి బాలస్వామి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర కమిషనర్లు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విస్సన్నపేట : యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను విస్సన్నపేట ఎంపీడీవో చినరాట్నాలు, ఎంఈఓ సుధాకర్ సోమవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్‌వి సూర్యనారాయణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ చంటిబాబు, ఏ మురళి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ నగర ప్రజలకు, పోలీస్ సిబ్బంది, అధికారులకు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఈనెల 31వ తేదీ రాత్రి నూతన సంవత్సర వేడుకలను భద్రత రీత్యా జాగ్రత్తలు వహించాలని సూచించారు.

సినీ సంగీతంతో న్యూఇయర్‌కు స్వాగతం

విజయవాడ : ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ... యువత కోసం ప్రత్యేకంగా ఎంపిక చేసిన హుషారైన సినీ గీతాలతో.. సోమవారం రాత్రి స్థానిక గాంధీనగర్ కౌతా పూరా?నందం కళావేదికపై– మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో– "యువ తరంగం" కార్యక్రమాన్ని నిర్వహించారు. "కళాపీఠం" వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. పరుచూరు విజయలక్ష్మి నిర్వహణలో– లక్ష్మణ్ నాయక్, ఉమాశంకర్, రాజ్ కిషోర్, జోసఫ్, శ్రేయ, మల్లేశ్వరి, పి.శ్రీనివాస్, రేష్మా, దూపాటి శ్రీదేవి, రైల్వేశేఖర్, ఆదిరాల జయప్రభు, (వి.ఎం.సి.)శ్రీనివాస్, శర్మ, గోవింద్, ఆర్.వసంత్ కుమార్, సుధారాణి, జి.సీతాదేవి, జయంతి చక్రవర్తి తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన వివిధ సినిమా పాటలను ప్రేక్షకులు ఆనందించారు. కె.డేవిడ్ రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. నిడుమోలు రమా సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిట్టిబాబు, బి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కాగా.. విజయలక్ష్మి జన్మదిన వేడుకలను కౌతా కళావేదికపై నిర్వహించారు. వివిధ కళా సంస్థల ప్రతినిధులు, గాయకులు, కళాకారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

చిన్న ఆవిష్కరణలతోనూ సవాళ్లకు పరిష్కారాలు

- ●ఎపి సజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి
- ●ఇన్నోవికాస్ జాతీయ టెక్ ఎక్స్‌పో ప్రారంభం

విజయవాడ రూరల్ : పెరుగుతున్న కాలుష్యం, పర్యావరణ ఒత్తిడి కారణంగా భూమిపై వాతావరణ పరిస్థితుల్లో ఎన్నో మార్పులు సంభవిస్తున్నాయని రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి అన్నారు. ఇందుకు పరిష్కార మార్గాలను ఆవిష్కరించాలని ఆకాంక్షించారు. గ్రామ స్థాయిలో లేదా విద్యార్థి స్థాయిలో అభివద్ధి చేసే చిన్న ప్రాజెక్టులు కూడా ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను అందించగలవని ఆమె నొక్కి చెప్పారు. విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో మూడు రోజులపాటు జరిగే జాతీయ స్థాయి టెక్ ఎక్స్‌పో ఆన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎస్‌డీజీలు) ఇన్నోవికాస్ – 2025ను తేజస్వి సోమవారం ప్రారంభించారు. ఈఎక్స్‌పోలో 40 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల నుండి 800 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివద్ధి లక్ష్యాలకు అనుగుణంగా దాదాపు 212 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన అనేక ప్రాజెక్టులను ఆమె పరిశీలించి, వాటి ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చైర్మన్ నారెడ్ల నర్సిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారెడ్ల కీర్తి, ప్రిన్సిపాల్ పరమేశ్వర రావు, అలర్ట్ చైర్మన్ జయరాజు, పూర్వ విద్యార్థిని శరణ్య, అధ్యాపక బందం, పరిశ్రమ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్స్‌పోను ప్రారంభించి పరిశీలిస్తున్న తేజస్వి

లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు చెల్లించండి

కలెక్టర్‌కు ఆశ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి - విజయవాడ : పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే వాలంటీర్ల డబ్బులు వెంటనే చెల్లించాలని, మెటీరియల్ సక్రమంగా సరఫరా చేయాలని, మేల్ వాలంటీర్ల డబ్బులు కూడా ఆశ వర్కర్ల అకౌంట్లోనే వేయాలని ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశను సోమవారం జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి 6 నెలలకు ఒకసారి జరిగే కుష్టి వ్యాధి, తెల్లమచ్చల సర్వేలో భాగంగా ఈ ఏడాది రెండు విడతలగా 28 రోజులపాటు ఆశ వర్కర్లు సర్వే చేశారన్నారు. ఈ సర్వే మెటీరియల్ కిందిస్థాయి వరకు సరిగా సప్లై చేయకపోవడంతో ఆశా వర్కర్లనే జిరాక్స్ తీసుకుని చేయాలని అధికారులు చెప్పారని పేర్కొన్నారు. దీంతో ఆశ వర్కర్లు సొంత డబ్బులు పెట్టి ఫార్మేట్ జిరాక్స్ తీసుకుని చాక్ పీసులు కూడా కొనుక్కుని సర్వే నిర్వహించారని వివరించారు. పురుషుల మచ్చలు చూడటానికి మేల్ వాలంటీర్లను పెట్టుకుని సర్వే చేశారని వివరించారు. దీనిపై జిల్లా వైద్యాధికారి డిఎంఅండ్‌హెచ్‌ఓ, లెప్రసీ జిల్లా అధికారి (డిఎల్‌ఓ) భాను నాయక్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఈ.దుర్గా లక్ష్మి, టీ.హవేలా కుమారి, పి. శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం సమర్పిస్తున్న యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల తదితరులు

మైక్రోసాఫ్ట్ ఉపాధ్యక్షులు జితేంద్రకుమార్‌కు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యువత ఎప్పటికప్పుడు నూతన నైపుణ్యాలపై దృష్టి సారించాలని, ఈ క్రమంలో శరవేగంగా విస్తరిస్తున్న భారత ఆర్థికవ్యవస్థలో అపార అవకాశాలు వరిస్తాయని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయం (అమెరికా) వైస్ ప్రెసిడెంట్, అజ్యూర్ ఎఐ హెడ్, సిద్ధార్థ పూర్వ విద్యార్థి వీరమాచనేని జితేంద్రకుమార్ అన్నారు. సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళాశాలలోని వెబినార్ హాలులో ఇలస్ట్రియస్ సిద్ధార్థియన్ పేరుతో జితేంద్రకుమార్‌కు ఘనసత్కారం జరిగింది. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, అకాడమీ జాయింట్ సెక్రటరీ, కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలితప్రసాద్, ప్రిన్సిపల్స్ డాక్టర్ మేకా రమేష్, సిహెచ్. వెంకటేశ్వర్లు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, ఉపాధి కల్పన అధికారి కావూరి శ్రీధర్ తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జితేంద్రకుమార్ కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి పటిష్ట భద్రత : కలెక్టర్

ప్రజాశక్తి – విజయవాడ : ముక్కోటి ఏకాదశికి పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులో ఆయన సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ ఎన్.షణ్ముగం, ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు, ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.

సిపి కార్యాలయంలో 60 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో డిసిపి ఎస్.వి.డి.ప్రసాద్, క్రైమ్ ఎడిసిపి ఎం.రాజారావు బాధితుల నుండి 60 ఫిర్యాదులను స్వీకరించారు.

వృద్ధురాలి హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి దళితవాడకు చెందిన బొడ్డు గోవర్ధన (74) అనే వృద్ధురాలి హత్య కేసులో అదే గ్రామానికి చెందిన పీతా నాగరాజుపై నేరం రుజువుకావడంతో మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జి జి.రాజేశ్వరి జీవిత ఖైదు విధించారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. జ్ఞానాంబ, సిఎంఎస్ సిఐ జగదీశ్వర రావు, ప్రస్తుత భవానీపురం సిఐ ఉమమహేశ్వర రావు పర్యవేక్షణలో 12 మంది సాక్షులను విచారించారు.

భయభ్రాంతులకు గురిచేయొద్దు : వైసిపి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : భూ యజమానులను భయభ్రాంతులకు గురిచేయొద్దని వైసిపి ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ కోరారు. విజయవాడ భవానీపురం పున్నమిఘాట్‌లో "మాభూమి మా హక్కు – మా భూమిలోకి ప్రవేటు వ్యక్తులుగాని, ప్రభుత్వ అధికారులుగానీ రాకూడదు" అని పోరాటం చేస్తున్న ఆర్ఎస్ నెంబర్ 105, 106 భూ యజమానులను 'ఆవకాయ్ అమరావతి' పేరుతో అధికారులకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఎగ్జిబిషన్ పెట్టుకోవడానికి అనుమతించిన విఎంసి కమిషనర్... ఇప్పుడు అర్ధాంతరంగా అనుమతిని రద్దు చేస్తున్నట్లు నోటీసు జారీ చేయడం సరికాదన్నారు.

నోటీసు

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఐ.పి. నెం.42/2024

బిట్‌వీన్: Balabadra Venkateswarlu

... పిటిషనర్స్

ఎదిరి

Ramakoti Chinni And Others ... రెస్పాండెంట్స్

To:

R53 The Manager, Ashu Finance Ltd.(AAVISHKAR Group) Vijayawada, Krishna Dist, Cell No: 9230131407.

పై నెంబరు ఇన్‌సాల్వెంట్ పిటిషన్‌లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటిసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటిసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 09-01-2026వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10-30 ని॥లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది.09-01-2026

వి. శ్రీనివాస్,
పిటిషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9704662630

ప్రకటన

మా క్లయింట్‌అగు యర్రంశెట్టి విజయలక్ష్మి, భర్త రాజా రంగరావ్, నివాసం: యలమంచిలి రెసిడెన్సీ, వికాస్ పబ్లిక్ స్కూల్ రోడ్డు, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్, యస్. టి. ర్ జిల్లా., వాస్తవ్యులు యావన్మందికి తెలియజేయనది ఏమనగా.

నా క్లెయింట్ గు విజయలక్ష్మి V FOOD EX, V Accommodation అను పేరుతో PG హాస్టల్ ను అద్దెకు 01-06-2020 నుండి 29-03-2023 వరకు శోభ సాంబమూర్తి బిల్డింగ్ డోర్ నెం. 19-219/6, ప్రసాదంపాడు లో నిర్వహించిఉన్నారు. ఆ అద్దెకు తీసుకున్న బిల్డింగ్ లో నా క్లయింట్ కు సంబంధిచిన వస్తువులు, ఫర్నీచర్, బ్యాంక్ చెక్కులు, డాక్యుమెంట్స్, సర్టి ఫికెట్స్, మొ: అందులో కలవు. నా క్లయింట్ లేని సమయం లో బిల్డింగ్ యజమానులు అగు ఎస్.పద్మ, రాజశేఖర్ లు బిల్డింగ్ కు తాళం వేసుకొని, వాళ్ళ ఆధీనంలో నా క్లయింట్ బిజినెస్ తీసుకొని ఉన్నారు. దీనిపై నా క్లయింట్ ది.23-03-2023 నా పటమట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసియున్నారు, వారు చర్యలు తీసుకోకపోతే మరలా నా క్లయింట్ ది.31-03-2023, 03-04-2023 నా విజయవాడ పోలీస్ కమిషనర్ గారికి పిర్యాదు చేసియున్నారు. నా క్లయింట్ కు సంబంధిచిన కొన్ని కాళీ చెక్కుల పై సంతకములు చేసిన చెక్కులు ఆగు విజయవాడ మాత టవర్స్ బ్రాంచి, ఆక్సిస్ బ్యాంక్ కు, సంబంధిచిన అకౌంటు నెం. 917020044273485. మరియు కోటాక్ మహీంద్రా బ్యాంక్ చెక్కులు గు అకౌంటు నెం.729010034095, మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, అగ్రిమెంట్ అన్నీయు కూడా ఆ బిల్డింగ్ ఆఫీసు లాకర్ లో ఉండియున్నవి. ఈ విషయం పై నా క్లయింట్ కు చెందిన వస్తువులు, చెక్కులపై బ్యాంక్ కు, పోలీస్ వారికి మరియు బిల్డింగ్ యజమానులకు సదరు విషయం పై లీగల్ నోటిస్ లు పంపించి ఉన్నారు. నా క్లయింట్ కి సంభందించిన పత్రాలు, చెక్కులు ఆ సమయంలో దొరకనదున పలుమార్లు పిర్యాదు చేసి విచారించినా దొరకనందున యీ పేపర్ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయుచున్నాము. ఎవరికైనా దొరికినాను, వారి ధీనంలో యుండి ఉన్నాను వెంటనే నాక్లయింట్ కు గాని లేదా ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు. లేని యెడల ఎవరైన నా క్లయింట్ సంభందించిన పత్రాలు, చెక్కులు చెక్కులు తప్పు ఉద్దేశంతో దుర్వినియోగం చేసిన యెడల వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోనబడును.

ఇట్లు,
బి.రమేష్ బాబు,
క్లయింట్ తరుపు న్యాయవాది,
ఆఫీస్ డోర్ నెంబర్: 59A-21/3-2/7,
FF:3, వెంకట సాయి రెసిడెన్సీ,
విజయ నగర్ కాలనీ. 520 007
విజయవాడ/అమరావతి.
సెల్: 9390099992

బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-కోడూరు : ఆప్కాబ్ సహకార ఉత్సవ్ 3.0 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి కోడూరు డిసిసిబి బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎం వెంకటేశ్వర్లు, నందిగామ బ్యాంక్ నుంచి శ్రీరామ్ విజేతలగా నిలిచినట్లు మచిలీపట్నం కేడిసిసి బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్ తెలిపారు. ఆప్కాబ్ సహకార ఉత్సవ్‌లో భాగంగా నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ పోటీలలో ప్రతిభను కనపరిచి ఉన్నతాధికారుల చేతుల మీదుగా వీరి ఇరువురు ప్రశంసా పత్రం, మెమెంటోస్ అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విజేతలను కోడూరు మండలం పిఎసిఎస్ లా చైర్మన్లు, సీఈఓ లు అభినందనలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 44 వ డివిజన్ రుస్తుం బాధకు చెందిన విడి హనుమంతరావు గుండెపోటుతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ఆ కుటుంబానికి తమ వంతు సహకారంగా 6000 రూపాయల నగదు, నిత్యవసర సరుకులు అందజేశామన్నారు. ప్రభుత్వపరంగా పింఛను, కుమార్తెలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ చలమల శెట్టి రమేష్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ పాల్గొన్నారు.

వందమందికి దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్యచౌదరి మనమరాలు ఆద్య జన్మదినం సందర్భంగా మండలంలోని చంద్రాల గ్రామంలో వందమంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే ఆ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల లోని 60 మంది విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్, పోలవరపు వెంకట్రావు, జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్ లయన్స్ సభ్యులు నవాబు పాల్గొన్నారు.

గోపాలకృష్ణకు నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్థానిక ఏసీ గ్రంథాలయం భవన దాతలు మైనేని గోపాలకృష్ణ వర్ధంతిని ఆదివారం స్థానిక ఏసీ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. జాగృతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ గబ్బిట దుర్గాప్రసాద్, మాజీ శాసనసభ మండలి సభ్యులు రాజేంద్రప్రసాద్ తదితరులు ముఖ్యఅతిథిగా పాల్గొని మైనేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన జన్మభూమి ప్రాంత సేవలను విస్మరించని ఆదర్శమూర్తి మైనేని అన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెలపాక ప్రకాష్, గరికపర్రు మాజీ సర్పంచ్ పొట్లూరు గోపాలకృష్ణ, గ్రంథాలయ అధికారి రమణి, సంస్థ కార్యవర్గ సభ్యులు గబ్బిట వెంకటరమణ పాల్గొన్నారు.

అప్పలరాజు అరెస్టు దుర్మార్గం

రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : స్థానిక గుండా బత్తల ఆంజనేయులు భవనంలో బంటుమిల్లి మండలం రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కృష్ణాజిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు వై. నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు, రైతుల సమస్యలపై పోరాడుతున్న అనకాపల్లి జిల్లా రైతుసంఘం కార్యదర్శి అప్పలరాజుపై ప్రభుత్వం పి.డి యాక్ట్‌పై అరెస్ట్ చేసి జైలుకు పంపటం అప్రజాస్వామ్యం, దుర్మార్గం అన్నారు. వెంటనే భేషరతుపై అతన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు మాజేటి

మాట్లాడుతున్న వై.నరసింహారావు

శ్రీనివాసరావు, రైతుసంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దనరావు, కంటమనేని మురళి మోహన్, ఎడ్లపల్లి పెద్దిరాజులు, కొమ్మలపాటి రవి , వంగల రాజా పాల్గొన్నారు.

13 నుంచి జోసఫ్ తంబీ ఉత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : జనవరి 13, 14, 15 తేదీలలో బ్రదర్ జోసఫ్ తంబి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాలు జయప్రదం కావడానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు సహకరిం చాలని పుణ్యక్షేత్రం రెక్టర్ పాలడుగు జోసెఫ్ అన్నారు. ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లి బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రం ఆవరణలో సోమవారం జోసఫ్ తంబి 81 వ వర్ధంతి మహోత్సవాల ను విజయవంతం చేయా లని కోరుతూ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ జోసఫ్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు లేకుండా అన్ని విభాగాల అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇ సత్య కుమార్, ఇఓ పి ఆర్డి ధిలీఫ్, ఆత్కూరు ఎస్సై, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, పంచాయితీ తదితర శాఖల అధికారులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆనంతరం బ్రదర్ జోసెఫ్ తంబి ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరణ చేశారు.

'మీకోసం'లో 152 అర్జీలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ హాలులో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కేఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డి.ఎస్.పి శ్రీనివాసరావులతో కలసి మీకోసయి నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీ లను స్వీకరించారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 152 అర్జీలు వచ్చినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు.

డిసెంబర్ 31 నే పింఛన్లు పంపిణీ : జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సరం అయినందున ముందుగానే ఈనెల 31వ తేదీన బుధవారం లబ్ధిదారులందరికీ పింఛన్లు పంపిణీ చేయాలని కలెక్టర్ వివరించారు.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించి బలోపేతం చేయాలి వ్యకాస.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించి బలోపేతం చేయాలని, పని దినాలు 100 రోజులకు నుంచి 200 రోజులకు పెంచాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్ కుమార్, సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు లు అర్జీ సమర్పించారు. కనీస వేతనం 700 రూపాయల కంటే తక్కువ కాకుండా చూడాలని, వేతనాలు రోజువారి లేదా వారాంతపు చెల్లింపులతో ఆలస్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.

బిసి ఉద్యోగుల మహాసభ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : ఆల్ ఏపి బిసి, ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జనవరి 4వ తేదిన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రస్త్రలో అమరావతి ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలని గుడివాడ నియోజకవర్గం బిసి ఐక్యవేదిక ఆహ్వాన కమిటీ కో- ఆర్డినేటర్స్ రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు, గులిపల్లి ప్రభాకర్‌రావు, అగస్తి ఆదివిష్ణులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. బిసి ఐక్యవేదిక నాయకులు కొలుసు రాజా, లోయ శివాజీ, వసంతవాడ దుర్గారావు, బోయిన సోమశేఖర్‌రావు, అర్నపల్లి పాండు పాల్గొన్నారు.

పాఠశాలకు పర్నీచర్ వితరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పెంజెంద్ర జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ఫర్నిచర్‌ను ఆ స్కూల్ పూర్వ విద్యార్థి వితరణ చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త పూర్వ విద్యార్థి బొప్పన కృష్ణ ప్రసాద్ పాఠశా లకు 10 వేల రూపాయల విలువ చేసే ఫర్నిచర్ ను సోమవారం అందజేశారు. సేవా ద కృథంతో విరాళం అందజేసిన బొప్పన కృష్ణప్రసాద్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

బస్సులు రాక ఇబ్బందులు

ప్రజాశక్తి-మొవ్వ: మచిలీపట్నం ఆర్టీసీ డ్రైవర్‌పై ఇరువురు యువకులు దాడి చేసిన సంఘటనతో మచిలీపట్నం నుంచి కాజ, కోసూరు మీదుగా మొవ్వకు వెళ్లే బస్సులు నిలిచిపోవడంతో అటు కాలేజీ విద్యార్థులు, ఇటు ప్రయాణికులు ఇబ్బందులు పాల్పడుతున్నారు. ఈ సంఘ టన జరిగి పది రోజులైనా ప్రజాప్రతినిధులు గాని అధికా రులు గానీ చర్యలు తీసుకోకపోవడంతో బస్సులు నడవడానికి బ్రేక్ పడింది. ఈ సంఘటన ఈనెల 20వ తారీకున జరిగింది. మొవ్వ నుంచి మచిలీపట్నం వెళుతున్న బస్సును కోసూరు సెంటర్లో ఆపలేదన్న కారణంగా ఇద్దరు యువకులు కోసూరు సెంటర్ దాటిన తర్వాత గల పెట్రోల్ బంకు సమీపంలో బస్సును ఆపి డ్రైవర్ పై దాడి చేశారు. దీనిపై డ్రైవర్ ఉప్పాల రాఘవరావు ఇచ్చిన ఫిర్యాదుతో

బస్సులు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

కూచిపూడి ఎస్ఐ పి శిరీష ఇరువురు యువ కులపై కేసు నమోదు చేశారు. అయితే డ్రైవర్ దాడిపై నిరసన 21వ తారీకు నుంచి ఆ రూట్ లో తిరిగే బందరు డిపో ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయడంతో ప్రయాణ ికులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మొవ్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు, మచిలీపట్నం లోని విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు.

ఎంఎల్ఏకు 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-కంకిపాడు : భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తీరును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సంఘీభావం తెలియజేయాలని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు 104 ఉద్యోగులు వినతిపత్రం సోమవారం అందించారు. అనంతరం కృష్ణా జిల్లా కోశాధికారి బి. సుబ్బారావు మాట్లాడుతూ భవ్య హెల్ప్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ రాష్ట్రంలో 104 కాంట్రాక్ట్ దక్కించుకున్నప్పటినుండి ఈ ఏడు నెలల్లో కార్మికులను పూర్తిగా దోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. గత యాజమాన్యం ఇచ్చిన చివరి నెల వేతనం కొనసాగించాల్సిన బాధ్య తను విస్మరించి ఆ జీతల్లో కోతలు విధించిందని, క్యాజు వల్ లీవ్ లను పూర్తిగా రద్దు చేసిందని అన్నారు. ఎమ్. వెంకటేశ్వరావు, ప్రదీప్, రాజారావు, సురేష్ పాల్గొన్నారు.

బందరులో చోరీ

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : సాంప్రదాయ ముస్లిం మహిళ బురఖా ధరించిన వేషధారణలో వచ్చి కేవలం ఐదు నిమిషాల్లో దోపిడీ చేసి వెళ్లిపోయిన సంఘటన సోమవారం మచిలీపట్నంలో సంచలనం సృష్టించింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో 10వ డివిజన్ సుకర్లాబాదులో

సిసి కెమెరాలో రికార్డ్ అయిన దృశ్యం

గుర్తుతెలియని యువతి చోరీకి పాల్పడింది. అబ్దుల్ నయుం భాష ,నూర్జహాన్ దంపతులు. వీరు సుకర్లాబాద్‌లో ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. భాష గోల్డ్ కవరింగ్ వర్క్స్ చేస్తూ ఉంటాడు. నూర్జహాన్ గృహిణి. సోమవారం నూర్జహాన్ ఓ కార్యక్రమం నిమిత్తం ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లారు. గుర్తుతెలియని ఓ యువతి బురఖా ధరించి ఇంటి వెనుక నుండి ఇంట్లోకి ప్రవేశించి అల్మారాలో ఉన్న బీరువా తాళాలు తీసి బీరువాలో ఉన్న బంగారం, వెండి, చీరలు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. వీటి విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని అంచనా. ఈ మేరకు చిలకలపూడి పోలీస్‌స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిధులు గోల్‌మాల్‌లో పోస్టుమ్యాన్ అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఉంగుటూరు మండల కేంద్రం లోని పోస్టాఫీసు ఖాతాదారుల నుండి లక్షల రూపాయలను అపహరించిన నేరం రుజువు కావడంతో పోస్ట్‌మ్యాన్ కందవల్లి శేఖర్‌ను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఉంగుటూరు ఎస్సై యు గోవిందు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ శేఖర్ ఉంగుటూరు పోస్టాఫీసులో గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని, అతను ఖాతాదారుల నుండి జమచేయమని వచ్చిన నిధులను వ్యసనాలకు ఉపయోగించినట్లు, నకిలీ పాస్‌బుక్‌లు తయారు చేసి ఖాతాదారులను మోసం చేసినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. పోస్ట్ ఆఫీస్ గుడివాడ ఇన్స్పెక్టర్ భూక్యా విజయ్ పిర్యాదు మేరకు ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు కేసు నమోదు చేసి రెండు ప్రత్యేక బృందాల ద్వారా శేఖర్ కోసం గాలింపు చర్యలు చేపట్టామని, సోమవారం ఉదయం హనుమాన్ జంక్షన్ ఫ్లై ఓవర్ వద్ద శేఖర్‌ను అరెస్టు చేశామని అన్నారు. నిందితుడు శేఖర్ ను విచారించగా నకిలీ పాస్‌పుస్తకాలను ఉంగుటూరు ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న తన నివాసం సమీపంలోని వరిగడ్డిలో దాచినట్లు వెల్లడించాడని. ఆ ప్రదేశానికి వెళ్ళి మధ్యవర్తుల సమక్షంలో సుమారు 300 పాస్ పుస్తకాలు స్వాధీ నం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. శేఖర్‌ను గన్నవరం కోర్టులో హాజరు పర్చగా14 రోజులు రిమాండ్ విధించారని అన్నారు.

చోరీ కేసులో యువకుడు అరెస్టు

ప్రజాశక్తి-పెడన : పెడనలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని పెడన పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పెడన సీఐ నాగేంద్ర ప్రసాద్ మార్గదర్శకత్వంలో పెడన ఎస్ఐ జి. సత్యనారాయణ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్తుడును పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెడన పట్టణం 6వ వార్డు నివాసి రామిశెట్టి మణికంఠ (తండ్రి: నాగేశ్వరావు)చెడు వ్యసనాలకు బానిసై పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్నాడు. అతనిపై పెడన పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయని, నిందితుడి వద్ద నుంచి సుమారు 60 గ్రాముల బంగారం, 130 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతన్ని అరెస్టు చేసి తగిన ఆధారాలతో మచిలీపట్నం స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి జుడీషియల్ రిమాండ్‌కు పంపించారు.

కోడి కత్తులు స్వాధీనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కోడి కత్తులు 240 స్వాధీన పరుచుకున్నట్లు గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి.వి సత్యనారాయణ సోమవారం తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ సమీపంలో కోడి కత్తులు ఉన్నట్లు తెలిసిన సమాచారంతో వారి సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి కుంభం రామకృష్ణ అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి 240 కోడి కత్తులు స్వాధీన పరుచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన పేకాట, జూదం వంటి క్రీడలు ఆడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమాలు ట్రైనీ ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల కాలుష్యం నుంచి కాపాడండి

మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం, సిపిఐ ఆందోళన

ప్రజాశక్తి జగ్గయ్యపేట

ఆటోనగర్‌లోని పరిశ్రమల కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలని సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారం నిర్వహించారు. మున్సిపల్ సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు నివారించారు. గతంలో పాలక మండలి మద్రాస్ సిమెంట్ కర్మాగారం వల్ల వస్తున్న కాలుష్యం నియంత్రించాలని తీర్మానం చేసిందని, నాయకులు అందరికి ఎన్నో సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని, ఉన్న కర్మాగారాల వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంటే, మరో పక్క కొత్త కర్మాగారాల ఏర్పాటు దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిల్ సభ్యులు కిందకు దిగివచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిశ్రమలను, భూగర్భ జలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తమ కౌన్సిల్ సభ్యులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశాను కలిసి సమస్యను వివరించి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళకారులు తమ ఆందోళన నిర్మించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, నాయకులు ధరణికోట వెంకటరమణ, గద్దెనని, సిపిఎం నాయకులు కోటా కృష్ణ, కోటా రవికుమార్, రావెళ్ల శేషు, సిపిఐ నాయకులు అంబోజి శివాజీ, ఆటోనగర్ చిన్న పరిశ్రమల యజమానులు, కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ప్రజలు

కాలుష్యంపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే తాతయ్య వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణాన్ని కాలుష్య కోరల నుండి రక్షించాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మంగళవారం జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆటోనగర్ మరియు పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమలు అత్యంత ప్రమాదకరమైన 'లెడ్ నైట్రేట్' (లీడ్ నైట్రేట్) వంటి ప్రమాదకర రసాయనాలతో పాటుగా ఇతర రసాయనాలను గాలిలోకి వదులుతున్నాయని, దీనికి ప్రతి కెమికల్ కంపెనీ బాధ్యత వహించాలని, దీనివల్ల ప్రజలు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భూగర్భ జలాలు కలుషితం చేస్తున్నారని, కెమికల్ వ్యర్థాలను భూమిలోకి ఇంకిపోయేలా నీటిలో కలపడం వల్ల తాగునీరు విషతుల్యమవుతోందని, ఇటీవల ఈ నీరు తాగి మూగజీవాలు మరణించడం అత్యంత దిగ్భ్రాంతికరమని ఆవేదన వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట పరిసరాల్లోని అన్ని పరిశ్రమలను వెంటనే తనిఖీ చేయాలని, కాలుష్య నియంత్రణ యంత్రాలు సరిగా లేని పరిశ్రమలను తక్షణమే సీజ్ చేయాలని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ "పరిశ్రమల లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నారని, ఆటోనగర్ ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని, కాలుష్యం కు కారణమైన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నిబంధనలు అతిక్రమించే పరిశ్రమలకు నోటీసులు ఇచ్చి, అవసరమైతే వాటిని శాశ్వతంగా మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు మెరుగైన ఆరోగ్యం, స్వచ్ఛమైన గాలి అందించడమే తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పది రోజుల్లో కమిటీని పంపించి, పరిశ్రమలను తనిఖీ చేస్తామని, వారు వారి తీరును మార్చుకోకపోతే కఠిన చర్యలకు కూడా వెనకాడబోమని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, కొలగాని రాము, వేదులాపురి సైదా, గింజుపల్లి కష్ణ, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకష్ణారావు, టిడిపి నాయకులు వడేఘర్ ప్రకాష్ పాల్గొన్నారు.

కోడి కత్తులు స్వాధీనం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : విజయవాడలో సోమవారం పోలీసులు భారీగా కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అంబాపురంలో కోడి కత్తులున్నాయన్న సమాచారంతో దాడి చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎసిపి లతాకుమారి తెలిపారు. అదే గ్రామానికి చెందిన విజయ్ బాబును అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని నుంచి 500 కోడి కత్తులు కత్తులు, సానపెట్టే మిషన్ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కోడిపందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో త్రిపుర న్యాయమూర్తి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: బెజవాడ కనకదుర్గమ్మను త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ అమర్నాథ్ గౌడ్ కుటుంబ

సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బోర్రా రాధాకృష్ణ, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న జస్టిస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పత్తికొండ కోర్ట్ ప్రాంగణంలో పోలీసుల అక్రమ చర్యలను నిరసిస్తూ సోమవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ పోలీసులు అక్రమ చర్యలను ముక్తఖంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాయపూడి శ్రీనివాసరావు, జోనేబోయిన శ్రీనివాసరావు, ఎం.ఆంజనేయులు, కె.శ్రీనివాసరావు, దాసరి నాగేశ్వర రావు, దాసరి వెంకట కష్ణ, ప్రతాప్ రెడ్డి, కరుణాకర్, రత్నబాబు, జగజ్జీవన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పశ్చిమ నియోజకవర్గంలో టిడిపి పటిష్టతకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. స్థానిక గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో కేశినేని శివనాథ్, ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్‌రావు సమక్షంలో నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ్, 51వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కుంచం దుర్గారావు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్ కుమార్, సీనియర్ మహిళా నేత బంక నాగమణి, నవిరి మహేష్, తమ్మిన శేఖర్, కుంచం బాలకృష్ణ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు పది అర్జీలు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పది అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో మాధురి తెలిపారు. తిరువూరు డివిజన్ లోని వివిధ మండలాల నుంచి 10 మందిలో రెవిన్యూ సంబంధ సమ స్యలపై 5, భూ సర్వేపై 4, పౌరసరఫరాల సమ స్యలపై ఒక అర్జీ అందినట్లు తెలిపారు. విస్సన్న పేట, ఏకొండూరు, తిరువూరు తహశీల్దార్ కార్యా లయాల్లో జరిగిన పీజీఆర్ఎస్ లో 3 అర్జీల చొప్పున, గంపలగూడెంలో ఒక అర్జీ అందినట్లు తెలిపారు. ఫిర్యాదులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నట్లు ఆర్డీవో వెల్లడించారు.

ఉపకార వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: సామరంగం చౌక్‌లోని శ్రీ చల్లం రాజు వెంకట శేషయ్య ఎండోమెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ముదిరాజ్ శివ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, పశ్చిమ ఎం ఎల్ఏ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు విజయవాడలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అర్హులైన 120 మంది నిరుపేద విద్యార్థులకు రూ.5.60 లక్షల నగదును చెక్కుల రూపంలో ఉపకార వేతనాలగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

నిందితునికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వద్ద మహిళ హత్య కేసులో నిందితుడు పీతా నాగరాజుకు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. 2021 మార్చిలో గొల్లపూడిలో జరిగిన ఈ కేసులో నేరం రుజువవడంతో మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జి రాజేశ్వరి సోమవారం జీవిత ఖైదుతో పాటు రూ.3 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపాలిటీ పాలకమండలి సమావేశం సోమవారం మున్సిపల్ చైర్మన్ మున్సిపాల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ బడ్జెట్ 2026-27 సంవత్సరానికి 96 కోట్ల రూపాయలు బడ్జెట్‌గా పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని కాకతీయ సేవా సమితి కార్యాలయంలో సోమవారం కాకతీయ సేవా సమితి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొల్లి మార్షల్ స్టాలిన్, ప్రధాన కార్యదర్శి డా బొజ్జా రాజేష్, కోశాధికార కాటా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవాసమితి వ్యవస్థాపక సభ్యులు మరియు పూర్వపు అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై వేలం ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో యాత్రికులు సమర్పించే వెంట్రుకల విక్రయానికి సంబంధించి రెండేళ్ల కాల పరిమితికి నిర్వహించిన టెండర్ ప్రక్రియ సోమవారం ఘనంగా ముగిసింది. గత టెండర్లతో పోలిస్తే ఈసారి దేవస్థానానికి భారీ స్థాయిలో ఆదాయం సమకూరింది. ఈ టెండర్ ప్రక్రియను ఆలయ ఈఓ వి.కె. సీనానాయక్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు పి. రాఘవ రాజు, అవ్వారు శ్రీనివాసరావు, ఎం. శ్రావణి,ఏసీ ఆఫీస్ వేలం ఇన్‌ఛార్జ్ కె. విక్రమ్ పాల్గొన్నారు. మల్లికార్జున మహా మండపం లో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో 19 మంది వ్యాపారులు పాల్గొన్నారు. సీల్డ్ టెండర్లో 13 షెడ్యూల్స్ విక్రయించగా, నలుగురు పాల్గొన్నారు.

కనకమేడలను కలిసిన నేతలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

సుప్రీంకోర్టు అదనపు సోలి సిటర్ జనరల్‌గా నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యుడు కనకమెడల రవీంద్రకుమార్‌ను పెనుగంచిప్రోలు మండలంలోని కొనకంచి గ్రామానికి చెందిన నియోజకవర్గ తెలుగు యువత ప్రముఖుడు కసుకుర్తి దశరధి రామారావు నియోజకవర్గం టిడిపి మైనార్టీ సెల్ నాయకుడు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సిఫారసు మేరకు కోనకంచి గ్రామంలో ముస్లిం మైనార్టీ కమిటీ హాల్ నిర్మాణానికి రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో కనకమేడల రవీంద్ర కుమార్ ?50 నిధులను మంజూరు చేయటంతో కొనుకంచి గ్రామంలో నిలిచిపోయిన ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయటం జరిగిందని తెలిపారు దీనిని పురస్కరించుకొని కొనకంచి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే కలాం కసుకుర్తి దశరథ రాములు కనకమెడుల రవీంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సిఐటియు కార్మికులకు తోడు-నీడగా నిలు స్తోంది. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోంది. సిఐటియు నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగా ఎన్‌టిఆర్ జిల్లాలోని కార్మికవర్గం పలు ప్రయోజనాలు పొందారు. కార్మికులను చైతన్య పరుస్తూ, వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ, వాటి పరిష్కా రానికి ఎక్కడికక్కడ కార్మికులను ఐక్యం చేస్తూ పోరాడుతూ ఉంది. కార్మికులకు అండగా సిఐటియు నిలుస్తోంది.

విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనం వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు (ఫైల్)

సమస్యలపై రాజీలేని పోరు

• సిఐటియు అండతో వేతనాలు సాధించుకున్న కార్మికులు

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రానికే తలమానికంగా నిలిచిన విజయవాడ నగరంలోని అంబేద్కర్ స్మృతివనంలో పని చేస్తున్న 20 మంది పారిశుధ్య కార్మికులు, మరో పది మంది సెక్యూరిటీ సిబ్బందికి సిఐటియు అండగా నిలిచి గత నవంబర్‌లో నెల రోజుల పాటు ధర్నాలు, సమ్మెలు, నిరాహార దీక్షలు తదితర వివిధ రూపాల్లో ఆందోళనా పోరాటాలు నిర్వహించి, యట్టకేలకు జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ ద్వారా ఆరు మాసాల వేతనాలను ఇప్పించి, కార్మికులు సంఘం పెట్టుకునే విధంగా తోడు-నీడగా నిలిచింది. పది మాసాల నుంచి వేతనాలు ఇవ్వకుండా, పని భారం మోపుతూ సదరు కాంట్రాక్టర్, జిల్లా స్థాయి అధికారులు కార్మికులను వేధిస్తా ఉన్న విషయాన్ని సిఐటియు దృష్టికి సదరు కార్మికులు తీసుకురాగా, తాము అండగా ఉన్నామంటూ సిఐటియు నేతలు కార్మికుల్లో మనోధైర్యాన్ని నింపి, కార్మికులు పోరాడే శక్తిని సిఐటియు కల్పించింది. చివరకు చేసేది లేక జిల్లా కలెక్టర్, నగర కమిషనర్, సదరు కాంట్రాక్టర్ ముందుకు వచ్చి ఆరు మాసాల వేతనాలు ప్రస్తుతానికి ఇస్తున్నట్లు ప్రకటించడమే గాక, అక్కడికక్కడ వేతనాలు ఇచ్చారు. మరో నాలుగు మాసాల వేతనాలు త్వరలోనే మంజూరు చేస్తామని అధికారులు, సదరు కాంట్రాక్టర్ హామీ ఇవ్వక తప్పలేదు.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వెహికల్ డిపో క్రేన్ కార్మికుడు చెత్త డంపింగ్ యార్డులో పని చేస్తూ ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ... మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు), సిఐటియు నేతలు వెహికల్‌డిపో కార్మికులను ఏకం చేసి, ఏడు గంటల పాటు వెహికల్ డిపో వాహనాలన్ని ఒటీని నిలుపుదల చేసి, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా అధికారులు దిగిరాక తప్పలేదు. సదరు బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల నష్టపరిహారంతోపాటు కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం, ఇల్లు ఇచ్చేటట్లు కౌన్సిల్ తీర్మానం చేయక తప్పలేదు. బాధిత కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచారనే ఉద్దేశ్యంతో ఆందోళనలోపాల్గొన్న 9 మంది యూనియన్ నాయకులను అరెస్ట్ చేసి, వారిపై 11 సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం గమనార్హం. అలాగే విజయవాడ మున్సిపల్ క్లాప్ ఆటో కార్మికులు సిఐటియు అండతోనే పెండింగ్ జీతాలు సాధించుకున్నారు.సిఐటియు మద్దతుతో గత మే 16 నుండి 27 రోజులు సమ్మె చేసి, ఎట్టకేలకు విజయం సాధించారు. దీంతో సిఐటియు అనుబంధ మునిసిపల్ యూనియన్‌లో క్లాప్ ఆటో కార్మికులు చేరారు. సిఐటియు అండతోనే జక్కంపూడిలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు 3 రోజులు సమ్మె చేసి వేతనాలు బకాయిలను సాధించుకోగల్గారు. నందిగామ మున్సిపల్ కార్మికులు రిటైర్డ్ అయిన వారి ప్లేసులో సంబంధిత వారసులను తీసుకోవాలని, హెల్త్ అలవెన్స్‌ల బకాయిలు చెల్లించాలని 100 మంది కార్మికులు సిఐటియు, మునిసిపల్ యూనియన్ నేతృత్వంలో 3 రోజులు సమ్మె చేసిన ఫలితంగా ఆరుగురు కార్మికులను విధుల్లోకి తీసుకోక తప్పలేదు. గత ఏడాది విజయవాడలో సమరశీలంగా జరిగిన 16 రోజుల సమ్మెలో పలు తరగతుల ఉద్యోగ, కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఆనాడు విఎంసికి చెందిన వెహికల్ డిపోలో నూరు శాతం సమ్మె సక్సెస్ కాగా, యూనియన్ ప్రతిష్ట, పలుకుబడి కార్మికుల్లో పెరిగింది.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఎన్‌టిఆర్ జిల్లాలోని మున్సిపాల్టీలన్నింటిలో పలు రూపాల్లో ఆందోళనలు చేశారు.విజయవాడ మ్యాంగో మార్కెట్ ముఠా రంగం కార్మికులు సిఐటియు, ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రోజుల తరబడి ఆందోళనలు నిర్వహించి, ముఠాలకిచ్చే మామూళ్లు సాధించుకున్నారు. లారీ ఓనర్లు, కంపెనీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ సంస్థలు ముఠాలకు ఇచ్చే లారీ మామూళ్ళు ఎగ్గొట్టటానికి షాపుల యజమానులతో కలిసి చేసిన పలు ప్రయత్నాలను యూనియన్ అండతో కార్మికులు తిప్పికొట్టారు. వన్‌టౌన్ ఐరన్ యార్డ్, పైపుల షాప్‌లకు వచ్చిన లారీలపై పని చేసే ముఠా కార్మికులకు మామూళ్ళు ఇవ్వకుండా పోలీసుల అండతో సంబందిత షాపుల యాజమాన్యం అడ్డం తిరిగితే యూనియన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్మికులను సమీకరించి పోరాటం చేసి, మామూళ్ల సాధించుకున్నారు..షాపుల పేరు మార్చి వేరే చోట కొత్త షాపులు పెట్టి ముఠాలను తీసివేసే ప్రయత్నాలను తిప్పి కొట్టి ముఠాలకు పని నిలబెట్టగలిగారు.ఒక లారీలో నుంచి మరొక లారీలోకి సరుకు లోడింగ్-అన్‌లోడింగ్ చేస్తే సాంప్రదాయంగా ఇచ్చే డబుల్‌కూలిని మ్యాంగో మార్కెట్ ముఠా కార్మికులు రెండు నెలల పాటు పోరాడి సిఐటియు అండతో నిలబెట్టుకున్నారు.ఈ ప్రభావంతో అనేక మంది ఇతర యూనియన్లలోని కార్మికులు సిఐటియులో చేరారు. టెక్స్‌మో గోడౌన్ కార్మికులు రోజుల తరబడి పోరాడి పనిని నిలబెట్టుకున్నారు.

రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కోసం 42 రోజుల పాటు అంగన్‌వాడీ కార్మికులు రాజీలేనిపోరాటం చేశారు. మండల కేంద్రం అయిన ఎ.కొండూరు పిహెచ్‌సి/గ్రామానికి చెందిన తోట రాధమ్మ అనే ఆశా కార్మికురాలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నా సెలవు మంజూరు చేయక, వైద్యం అందక మృతి చెందింది. ఈమె కుటుంబాన్ని ఆదుకోవాలని ఆశావర్కర్స్ యూనియన్ నేతృత్వంలో రాధమ్మకు న్యాయం చేయాలని కోరుతూ పిహెచ్‌సిల వద్ద ఆశా వర్కర్లు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో చేసిన ఫలితంగా డియంఅ హెచ్‌ఓ, ఇతర అధికారులు స్పందించి, రూ.15000 అంత్యక్రియల ఖర్చులు, మరో రూ.45000 ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు పియంజెజెబివై పథకం క్రింద రూ.2లక్షలు వచ్చేలా చేస్తామని అధికారులు హామీనిచ్చేంత వరకు కార్మికులు పట్టువిడవలేదు. విజయవాడ రైల్వేస్టేషన్‌లోని రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ తమ పనిని కాపాడుకునేందుకు సిఐటియు ఆధ్వర్యంలో నెలల తరబడి ఆందోళనలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో రాజకీయ కారణాలతో తొలగించిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని జుజ్జూరు, అనిగండ్లపాడులో కార్మికులు పోరాడి కోర్టుకు వెళ్ళి ఆదేశాలు తెచ్చుకుని పని నిలబెట్టుకున్నారు. గొల్లపూడి తదితర చోట్ల అన్ని సంఘాల నుండి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఆటో, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు పోలీసుల కేసులు, వేధింపులు, యం.వి.యాక్టు సవరణలకు వ్యతిరేకంగా పోరాడారు..విజయవాడ బీసెంట్ రోడ్, లెనిన్ సెంటర్‌లో తొలగించిన చిరువ్యాపారులు యూనియన్ హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలోపోరాడి యధాతద స్థానాల్లో ఉండేటట్లు సాధించుకున్నానరు. నందిగామ, తిరువూరు, ఇబ్రహీంపట్నం రింగ్‌లోని తోపుడు బండ్లు తొలగించాలని ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు ప్రయత్నించగా సమరశీల పోరాటాలు చేసి పని నిలబెట్టుకున్నారు. హాకర్లపై పోలీసు కేసులు, వేధింపులకు వ్యతిరేకంగా ఆందోళన చేసి నిలబెట్టుకున్నారు. మైలవరంలో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్మికురాలిపై టిడిపి నాయకుడు దాడి చేయడంతో అతన్ని అరెస్ట్ చేయాలని కార్మికులు , బాధిత కుటుంబ సభ్యులతో కలిసి పని బంద్ చేసి రాస్తారోకో నిర్వహించి, దాడిచేసిన వ్యక్తితో అధికారులు, పోలీసులు అందరి సమక్షంలో కార్మికురాలికి క్షమాపణ చెప్పించారు.

విజయవాడలో ప్రచార జాతా, బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ : కార్మిక వర్గంలో చైతన్యాన్ని నింపుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో కార్మికవర్గంలో చైతన్యాన్ని కల్పిస్తూ, బైక్‌ర్యాలీలు, కరపత్రాల పంపిణీ, గ్రూపు మీటింగ్‌లు, కార్మికవాడల్లో, నివాస ప్రాంతాల్లో వివిధ రూపాల్లో ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ ప్రచార జాతా కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. సింగ్‌నగర్‌లోని ప్రకాష్ నగర్, సత్యనారాయణపురం, మధురానగర్, గవర్నర్ పేట, ఏలూరు లాకులు, ఉర్వశి సెంటర్, లెనిన్ సెంటర్, పాత బస్టాండు, వెహికల్ డిపో, రైల్వే స్టేషన్, ఏలూరు రోడ్డు, డోర్నకల్ రోడ్డు, బీసెంట్ రోడ్డులో జాతాలతో వాడవాడలా, ఆయా వార్డుల్లో ప్రచారం హోరెత్తింది. జాతా వెళ్లిన ప్రతి ప్రాంతంలోనూ కార్మికులు ఘన స్వాగతం పలికారు. సింగ్‌నగర్ ప్రకాష్ నగర్ బిల్డింగ్ కార్మికుల అడ్డా దగ్గర ప్రారంభమైన జాతాను నగర ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బ్రహ్మయ్య తొలుత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వై.సుబ్బారావు ఎం.సో మేశ్వరరావు, ఎం.బాబు రావు, టీ.ప్రవీణ్, నగర ఉపాధ్యక్షులు ఎం.వి రమణ, ఎం.సీతారాములు, సిఐటియు నగర నాయకులు జి.వెంకటేశ్వరరావు, బి.లక్ష్మణ్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రచార జాతాలో పాల్గొన్నారు.

బందరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆటో కార్మికులు

గుడివాడలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - గుడివాడ : మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం స్థానిక ఆటోనగర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి.రెడ్డి నాయకత్వంలో జరిగిన ర్యాలీలో మహాసభలను జయప్రదం చేయాలని నినాదాలతో చేశారు. అలాగే మహాసభల పోస్టర్లను పలుచోట్ల అతికించారు. ఈ బైక్ ర్యాలీలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు రేపానికొండ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, సిఐటియు నాయకులు యం.లక్ష్మణ రావు, బొంతు వెంకటేశ్వరరావు, సురేంద్ర, నాగేంద్రం, బండి శ్రీను, మహిళా నాయకురాలు యం ఝాన్సీ, అజీజ్, నానీ, పాల్గొన్నారు.

బందరులో ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సిఐటియు ఆల్‌ఇండియా మహాసభలు విజయవంతం చేయాలని మచిలీపట్నం కోనేరు సెంటర్లో ముఠా కార్మికులు చలో విశాఖ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. నవచైతన్య ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మూడు స్తంభాల సెంటర్లో కార్మికులు చలో విశాఖపట్నం పోస్టర్ ఆవిష్కరించి నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బాలసుబ్రమణ్యం, నగర కన్వీనర్ చిరువోలు జయరావు, ఆయా సంఘాల ప్రతినిధులను సమన్వయం చేసుకొని సిఐటియు మహా సభల ప్రచారాన్ని నిర్వహించారు.

కొత్త ఏడాదిలో నూతనోత్తేజంతో పని చేద్దాం

ఏపి ఎన్‌జీజీవో, జెఎసి నేతలతో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కొత్త ఏడాదిలో మరింత ఉత్సాహంతో నూతనుత్తేజంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా పని చేద్దామని, సమిష్టి భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం ఏపీ ఎన్‌జీజీవో, ఏపీ జేఏసీ నేతలు సిఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో సంఘ కేలండర్, డైరీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్‌జీజీవోస్ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ఎన్‌జీజీవోస్, ఏపీ జేఏసీ కీలక భాగస్వామ్యం అవుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలు, ఆకాంక్షలు నూతన సంవత్సరంలో నెరవేరుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో జనరల్ సెక్రటరీ డీవీ రమణ, ఏపీ యూటీఎఫ్ ప్రెసిడెంట్ నక్కా వెంకటేశ్వర్లు, ఏపీ ఎస్‌టీయూ ప్రెసిడెంట్ ఎం.రఘునాథరెడ్డి, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (257) ప్రెసిడెంట్ జి.హృదయరాజు, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (1938) ప్రెసిడెంట్ సీహెచ్ మంజుల, ఏపీపీటీడీ (ఎన్‌ఎంయూ అసోసియేషన్) ప్రెసిడెంట్ వై.శ్రీనివాస్, ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లు, ఏపీ సీపీఎస్ ప్రెసిడెంట్ కె.సతీష్, ఏపీ గ్రామ వార్డు సచివాలయం ప్రెసిడెంట్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: ఎరువులు పురుగు మందులు విక్రయాలు రిజిస్టర్ లో సక్రమంగా ఉంచకపోతే చట్టం పరంగా చర్యలు తీసుకుంటామని జగ్గయ్యపేట డివిజన్ ఏడిఏ శ్రీ భవాని హెచ్చరించారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు లో ప్రైవేటు ఎరువుల పురుగుల మందుల దుకాణాల్లో తాసిల్దార్ తో లక్ష్మి ఏవో రామ సుబ్బారెడ్డి కే భవాని కలిసి తనకి చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరంలో పోలిస్తే ఈ సంవత్సరం రవి మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు దానికి అనుకూలంగా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడకూడదని సూచించారు. ప్రతి షాపులో ఎరువులు ధరలను నోటీసు బోర్డులో పెట్టాలని తెలిపారు.

వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి

ప్రజాశక్తి-విజయవాడ: వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఫార్చ్యూన్ మురళి పార్క్ రోడ్, మదర్ తెరిసా జంక్షన్, పినమనేని పాలీ క్లినిక్ రోడ్, టిక్కెల్ రోడ్, జమ్మిచెట్టు సెంటర్, సాంబమూర్తి రోడ్ మ్యూజియం రోడ్డు, అజిత్ సింగ్ నగర్, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎక్కడైనా వ్యర్థాలు ఉన్నచో శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించాలని ఇంటింటి వ్యర్థల సేకరణ ఖచ్చితంగా జరగాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లోకి పంపాలని అన్నారు. అక్కడ నుండి జిందాల్ ప్లాంట్ కు ఎప్పడికప్పుడు చేరేడట్టు అధికారులు చూసుకోవాలని ఆదేశించారు.

అంగన్‌వాడీలకు అప్‌గ్రేడ్ ఉత్తర్వులు

ప్రజాశక్తి-నందిగామ: మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ, శిశు అభివద్ధి పథక అధికారి ఆధ్వర్యంలో అమలవుతున్న సమగ్ర శిశు అభివద్ధి సేవా పథకం (ఐసిడిఎస్)లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలుగా విధులు నిర్వహిస్తున్న పలువురు కార్యకర్తలు మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా అప్గ్రేడ్ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో అప్గ్రేడ్ ఉత్తర్వులను కూటమి నాయకులు , శాఖ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యకర్తలకు అందజేశారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలు మహిళా, శిశు సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం చేపడుతున్న ఈ అప్గ్రేడ్ ప్రక్రియ అభినందనీయమని తెలిపారు. గ్రామీణ స్థాయిలో తల్లి, శిశు ఆరోగ్యం, పోషణ, విద్యా అవగాహనలో అంగన్వాడీ కార్యకర్తల కషి మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

తాతయ్యను కలిసిన దూదేకుల నాయకులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను ఆయన నివాసంలో సోమవారం నియోజకవర్గ దూదేకుల సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల దూదేకుల సంఘ నియోజకవర్గ అధ్యక్షులుగా గౌరవరం గ్రామానికి చెందిన షేక్ పుల్లా సాహెబ్ ఎన్నికైన సందర్భంగా సంఘ కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న దూదేకులందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. సంఘ సభ్యుల కష్టసుఖాలను తెలుసుకుంటూ, ఎవరికైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించే దిశగా కార్యవర్గం చురుకుగా పనిచేయాలని కోరారు. సమాజ అభివద్ధే లక్ష్యంగా సేవాభావంతో ముందుకు వెళ్లాలని దూదేకుల సంఘ నాయకులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల కొండయ్య, ముత్తవరపు వెంకటేష్, సాధినీడి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక ద ష్టిసారించి.. సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సేవలతో పాటు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితరాలకు సంబంధించి మొత్తం 202 అర్జీలను స్వీకరించగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 49, పురపాలక పట్టణాభివ ద్ధికి సంబంధించి 40, వైద్యఆరోగ్యానికి సంబంధించి 23, డీఆర్‌డీఏకు సంబంధించి 15, పోలీసు శాఖకు సంబంధించి 12, విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించి, తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారులకు సరైనవిధంగా తెలియజేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

విఎంసి కమిషనర్‌కు 18 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ: అర్జీల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు మూడు సర్కిల్స్ పరిధిలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. సమస్యలపై వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారమైన సమస్యలతో అర్జీదారులు సంత ప్తి చెందాలని, ఎట్టిపరిస్థితిల్లో అర్జీలు పునరావ తం కారాదని స్పష్టం చేశారు. అనంతరం వార్డు సచివాలయ సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగర ప్రజలు తమ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన పురమిత్ర యాప్ పై ప్రజలకు విస్త త అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 18 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో పట్టణ ప్రణాళిక 9, ఇంజినీరింగ్ 4, రెవెన్యూ 2, ఎస్టేట్ 1,పబ్లిక్ హెల్త్ 1 , హౌసింగ్ 1 చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జున రావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమ త్) డాక్టర్ లత, ఎకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎస్.ఎఫ్.ఓ నరేష్, విఏఎస్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలను సందర్శించిన ఎంపి శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: స్టెల్లా కాలేజీ రోడ్డులోని మాతా టవర్స్ పక్కన గల ఆర్‌సిఎం చర్చ్‌ను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ సందర్శించారు. బిషప్ జోసప్ రాజారావు, వికార్ జనరల్ పాదర్ మువ్వల ప్రసాద్ చర్చికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఆత్మీయ సత్కారం చేశారు. 'సమాజంలో మానవత్వం, సహనం, సౌహార్దాన్ని పెంపొందించడంలో చర్చిల సేవలు ఎనలేనివి. ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేసే కార్యక్రమాలు అభినందనీయం. రాబోయే నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, సంతోషాన్ని నింపాలి" అంటూ బిషప్ జోసప్ రాజారావు కు ఎంపీ కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఊర్ల మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్, చాట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ:** సితార సెంటర్ వద్ద వున్న ఫిలదెల్ఫియా ఎజి చర్చ్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం సందర్శించారు. రెవ. చార్లెస్ పి.జాకబ్, రెవ.డా.ఫిలిప్ పి.జాకబ్ ఎంపికి స్వాగతం పలికారు. సమాజంలో శాంతి, ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించడంలో చర్చిల పాత్ర ఎంతో కీలకమైనదని ఎంపి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సొంగా సంజయ్ వర్మ, వల్లభనేని నరసింహా చౌదరి, రేగళ్ల లక్ష్మణారావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

నోటి ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఆరోగ్యకరమైన నోరు ఆరోగ్యకరమైన శరీరానికి పునాది అని ప్రముఖ దంత వైద్య ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా అన్నారు. దంత వైద్యంపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. నోటి సంరక్షణను తరచూ ఆరోగ్యంలోని "మరిచిపోయిన" అవకాశంగా చూస్తారు అన్నారు. జీర్ణ, శ్వాస వ్యవస్థలకు ద్వారంగా ఉన్న నోరు అసౌకర్యం కలిగే వరకు తరచూ నిర్లక్ష్యం చేయబడుతోందన్నారు. రోజుకు రెండుసార్లు పూర్తి 120 సెకన్ల పాటు పళ్ళు తోమడం, బ్యాక్టీరియా చేరికను తొలగించేందుకు ప్రతిరోజూ నాలుక శుభ్రపరచడం అవసరం అన్నారు. శక్తివంతమైన మూలికలను కలిపి, ఐడీఏ (ఇండియన్ డెంటల్ అసోసియేషన్) ఆమోద ముద్రను కలిగిన డాబర్ రెడ్ వంటి ఉత్పత్తులు, నోటి సంరక్షణకు ఉపయోగ పడతాయని అన్నారు.

నసీమా, పద్మలకు ఎంపి అభినందన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన షేక్ నసీమా, పితాని పద్మ మర్యాద పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను వారిరువురూ మంగళవారం కలిశారు. ఈ సందఠరేగా ఎంపీ కేశినేని శివనాథ్ వారికి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో టిడిపి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ

అన్న క్యాంటీన్‌లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం అజిత్ సింగ్‌నగర్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అక్కడున్న ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాటులు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, శానిటరీ సూపర్వైసర్ శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

60 మందికి ఉద్యోగ అర్హతా పత్రాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని స్థానిక వైజెఅర్‌డిఎమ్ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 5వ తారీఖున జరిగిన జాబ్‌మేళాలో 113 అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికవ్వగా సోమవారం 60 మందికి ఉద్యోగ అర్హతా పత్రాలు అందించారు. ఈసందర్భంగా మానేజ్మెంట్ మెంబెర్ కిరణ్ ఎంపికైన అభ్యర్థులను అభిన ందించి, జాబ్ మేళా ప్రతి 6 నెలలకి నిర్వహిస్తామని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీడ్స్ సంస్థ డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచితంగా ఉద్యోగ నైపుణ్యం మీద శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తోందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు టి .రవికుమర్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టరు జె ఉదయ్ భాస్కర్ ఉద్యోగం పొందిన అభ్యర్థులను అభినందిచారు.

పొదుపు ఎదుగుదలకు మలుపు : బండి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : జీవితంలో పొదుపు చేయటం అలవాటు చేసుకుంటే ఆర్థికంగా ఎదుగుదలకు దోహదపడుతుందని ఉమ్మడి కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 50.వ డివిజన్ సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన 120 డ్వాక్రా గ్రూపుల మహిళల సమావేశం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా గ్రూపుల ద్వారా వచ్చే రుణాలను మహిళలు సద్వినియోగపరుచుకోవాలని, పొదుపు వల్ల మనిషి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగు తారని అన్నారు. మహిళలు డ్వాక్రా ద్వారా తీసుకునే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డివిజన్ ఇన్చార్జిలు పడమట నాగరాజు, వాల్లే రామినాయుడు, వంపుగడవల చౌదరి, గడ్డంరాజు, గోవిందు, వాసు, సూరిబాబు పాల్గొన్నారు.

మినుము సాగుపై శిక్షణ

ప్రజాశక్తి - నాగాయలంక : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం స్థానిక నాగాయలంక మండలం టి . కొత్తపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మినుము పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలన్నారు. వ్యవసాయ శాఖ సంబంధించిన పథకాలను గురించి రైతులకు అవనిగడ్డ సబ్ డివిజన్ ఏడిఏ జయప్రద తెలిపారు. కేవికే శాస్త్రవేత్తలు రేవతి, మండల వ్యవసాయ అధికారి సంజీవ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఈ-ఆటోలు, తోపుడుబండ్లు పంపిణీ

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : గ్రామాల్లో చెత్త సేకరణకు వివిధ రంగుల చెత్తబుట్టలతో ఈ ఆటోలు తోపుడుబండ్లను ఏర్పాటు చేశామని, తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చెత్త సేకరణ ఈ-ఆటోలు, తోపుడుబండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ డా. జె అరుణ స్వయంగా ఈఆటోలను నడిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వ్యర్థాల నిర్వహణ కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకెళు తున్నామన్నారు. జిల్లాలో 8 ఈ-ఆటోలు, 171 తోపుడు బండ్లను చెత్త సేకరణ కోసం గ్రామాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కలిగి వాటిని వేరుచేసి చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ఇందుకోసం

ప్రతి ఈ- ఆటోలోనూ, తోపుడుబండ్ల లోను వేరువేరు రంగులతో చెత్తబుట్టలు ఏర్పాటు చేశామన్నారు. అందులో ఆకుపచ్చ రంగు చెత్త బుట్టలో తడి చెత్త, ఎరుపు రంగు చెత్త బుట్టలో హానికర వస్తువులు, నీలం రంగు చెత్తబుట్టలో పొడి చెత్త వేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ డాక్టర్ జె అరుణ, డి ఎల్ పి ఓ, ఎం డి .రజా ఉల్లా , గుడివాడ డిఎల్‌పిఓ , సంపత్ కుమారి, డిపిఓ కార్యాలయ ఏవో సీతారామయ్య పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశోధనా దృక్పథం పెంపుదలకు సదస్సులు దోహదం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : 'లిపిడోమిక్స్లో వినూత్న పరిశోధనలు' అంశంపై జాతీయ సదస్సును స్థానిక వి.వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, ఫార్మాస్యూ టికల్ అనాలిసిస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసెర్చ్ సైంటిస్ట్, వేన్ స్టేట్ యూనివర్సిటీ, డెట్రాయిట్, మిచిగన్, డాక్టర్ పి గోవిందయ్య (అమెరికా) హాజరై, ఎల్ సి- డి ఎం ఎస్-ఎమ్ ఎస్ సాంకేతికత ద్వారా ఫ్యాటీ యాసిడ్ ప్రొఫైలింగ్‌లో జరుగుతున్న వినూత్న పరిశోధనలు అనే అంశంపై ఉపన్యాసం అందించారు. లిపిడోమిక్స్ రంగంలో ఈ ఆధునిక విశ్లేషణ పద్ధతుల ప్రాముఖ్యతను, ఔషధ పరిశోధన, ఆరోగ్య శాస్త్రాల్లో వాటి వినియోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మణరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇటు వంటి జాతీయ సదస్సులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డి. లావణ్యతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాడీబిల్డింగ్‌లో బందరు యువకుడికి స్వర్ణం

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన బాడీ బిల్డింగ్ పోటీల్లో బందరు యువకుడు మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించాడు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలలో ఈ ఘనత సాధించాడు. మచిలీపట్నం మాచవరంకు చెందిన బీరం ప్రశాంత్ బాడీ బిల్డింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతను గతంలో అనేక బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పథకాలను సాధించాడు. న్యూ నవ్యాంధ్ర

బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బాడీ బిల్డింగ్ కార్యక్రమంలో బీరం ప్రశాంత్ 65 కేజీల విభాగంలో మొదటి స్థానం సాధించి బంగారు పథకం కైవసం చేసుకున్నాడు. న్యూ నవ్యాంధ్ర ఫిట్నెస్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ను అందుకున్నారు.

చల్లపల్లిలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : రక్తదానం ప్రాణంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్త దానం ఆవశ్యకత ను తెలుసుకోవాలని తాసిల్దార్ వనజాక్షి సూచించారు. స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, చల్లపల్లి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చల్లపల్లి తహసీల్దార్ డి. వనజాక్షిముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 31 మంది విద్యార్థులు పాల్గొని స్వఛ్ఛందంగా రక్తదానం చేశారు. మచిలీపట్నం పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ హనుమంతయ్య విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం శిబిర నిర్వహణకు సహకరించిన కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్‌ను రెడ్ క్రాస్ సంస్థ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఘంటసాల కృష్ణమోహన్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు పాల్గొన్నారు.

పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు గాంధీక్షేత్రం స్థాపన : మత్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో దారిద్య్రం, నిరక్షరా స్యత నిర్మూలనకు మండలి వెంకట కృష్ణారావు గాంధీ క్షేత్రం స్థాపించా రని గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు తెలిపారు. ఎంవి కృష్ణారావు శతజయంతి వేడుకలలో భాగంగా సోమవారం విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాజీవ్ సెంటర్ వద్ద కృష్ణారావు విగ్రహానికి పుష్పా భిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు చేపట్టిన నిర్మాణ కార్యక్రమం పూర్తితో మండలి వెంకటకృ ష్ణారావు అవనిగడ్డలో 1969లో గాంధీ క్షేత్రం స్థాపించా రన్నారు. అనంతరం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణారావు విగ్రహానికి పుష్పాభిషేకం చేశారు. అనంతరం మత్తి శ్రీనివాసులు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, ప్రభుత్వ ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు మండలి. వెంకట్రాం, శీలం అశ్విని కుమా ర్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి. వెంకటేశ్వ రరావు, అవనిగడ్డ, మోపిదేవి మండల పార్టీల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుడి జనార్దన్ రావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న మత్తి శ్రీనివాసరావు

నేడు ఎంవి కృష్ణారావు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని టీ. కొత్తపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు విగ్రహావిష్కరణ జరుగుతుందని ఎంవి కృష్ణారావు జయంతి నిర్వహణ కమిటీ కన్వీనర్, జనసేన నాయకులు బండ్రెడ్డి హరి తెలిపారు. సోమవారం అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఇందుకు సంబంధించిన పోస్టర్లను నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. నాగాయలంక ఎంవి కృష్ణారావు శత జయంతి కమిటీ ప్రతినిధులు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టిడిపి మండల పార్టీ అధ్యక్షు లు మెండు లక్ష్మణరావు (చంటి) తదితరులు పాల్గొన్నారు.

పెడన మున్సిపల్ కమిషనర్‌గా కొండయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- పెడన : పెడన మున్సిపల్ కమిషనర్ డి. కొండయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కడప జిల్లా ప్రొద్దుటూరులో అసిస్టెంట్ కమిషనర్గా పనిచేసిన ఆయన, పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులతో సమావేశమై పట్టణంలోని అభివ ద్ధి పనులు, ప్రజా సమస్యలపై సమీక్షించారు. పారదర్శకమైన పాలన అందిస్తూ పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఉషారామలో సాంకేతిక మేళా

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సాంకేతిక మేళా విజయవంతంగా నిర్వహించామని తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ జివికెఎస్ వి ప్రసాద్ అన్నారు. మండలం లోని ఉషా రామా కళాశాల లో సోమవారం 'కోడ్ అండ్ క్వెస్ట్ ఫేరియా' సాంకేతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల కోడింగ్, సమస్య పరిష్కార సామర్థ్యం, ఇంటర్వ్యూలకు సిద్ధపడేవిదంగా పెంపొందించే లక్ష్యంతో హైర్ రెడీ, కోడ్ కాంబాట్, బ్రెయిన్ క్వెస్ట్ వంటి ఆటలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, సిద్ధాంత జ్ఞానాన్ని, పరిశ్రమ అవసరాలకు మధ్య అంతరాన్ని తగ్గించే దానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎం.ఎం. రాయ్ చౌదరి, డా. సత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : జడ జనన్న ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణి అభినందనీయమని ఎంఆర్‌పిఎస్ నాయకులు కంచర్ల సుధాకర్ అన్నారు. సోమవారం హోలి చర్చి మనిస్ట్రీట్స్ యూద గోత్రపు సింహగర్జనలో గుడ్‌మెన్‌పేటకు చెందిన జడ జాన్‌రాజు(జానన్న) ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షుడు వేసుపోగు ఇమ్మనియేల్, హెూలి చర్చ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పాత ఎఫ్ఎంబిల ప్రకారమే సర్వే నిర్వహించాలని వినతి

ప్రజాశక్తి- మోపిదేవి : పాత ఎఫ్ఎంబిలల ప్రకారమే సర్వే నిర్వహించాలని మోపిదేవిలంక గ్రామ పంచాయతీ సర్పంచ్ మోర్ల జ్యోత్స్న అన్నారు. మండల కేంద్రమైన మోపిదేవిలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో తహశీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్‌కు సర్పంచ్ వినతి పత్రాన్ని అందజేశారు. మోపిదేవి లంక గ్రామంలో సర్వే నిర్వహించు నాటికి అర్జీలో తాము పేర్కొన్న అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా సర్వే సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ హరిహరనాథ్ ను సర్పంచ్ కోరారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు గ్రామంలో 70 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసిన వాటర్ ట్యాంకులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. అలాగే 36 లక్షల రూపాయల నిధులతో యానాదుల కాలనీలో వెల్నెస్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి సంక్షేమంతో ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు.

జగదీప్ ధన్కర్‌కు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: భారత పూర్వ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి జి. బాలసుబ్రమణ్యం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతంలో ఆరు లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ బి సత్యబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నగరపాలక సంస్థకు రావాల్సిన రూ. 640 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరారు. నగరపాలక సంస్థలో పలు కాంట్రాక్టు పనులు చేసిన 215 మంది కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన సుమారు రూ. 150 కోట్లు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని గుర్తు చేశారు. ఇవికాక రూ. 50 కోట్లు బిల్లులు వరకు చెల్లించవలసి ఉందన్నారు. నగరంలోని కొండ ప్రాంతాల అభివ ద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ గ్రాండ్లు విడుదల చేసి నగరాభివృద్ధికి తోడ్పడవలసిందిగా సత్యబాబు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇమ్యూనిటీ సెక్రటరీ శంకర్, స్థానిక పెద్దలు జి నాగరాజు, ఎస్ లక్ష్మి, గురమ్మ, సిహెచ్ లక్ష్మి, ఎల్ వరలక్ష్మి, ఎస్ దుర్గారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లం రాజుకు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు విజయవాడ వచ్చిన సందర్భంగా సోమవారం భవానిపురంలోని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్‌కుమార్ స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పల్లం రాజును సత్కరించారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు, వర్తమాన రాజకీయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నరహరిశెట్టి నరసింహారావు, అల్లం పూర్ణచంద్రరావు, పంచకర్ల కళ్యాణ్, కార్తీక్ పులి, గొల్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ముక్కోటి ఏకాదశి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ నెల 30వ తేదీన ఉదయం 5 గంటల 16 నిమిషాల నుంచి శ్రీ తిరుపతమ్మ అమ్మవారు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఇస్తారని ఆలయ ఈవో బి.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు సాయంత్రం 6.21 నిమిషాలకు గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు.

పద్మశాలీ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏడుకొండలు

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా మైలవరానికి చెందిన దునక ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశం తిరుపతిలో జరిగిందని, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జివి నాగేశ్వరరావు చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు ఏడుకొండలు తెలిపారు. ప్రస్తుతం ఏడుకొండలు మైలవరం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

కమిషనరేట్‌కు 60 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని డిసిపి ఎస్.వి.డి.ప్రసాద్, క్రైమ్ ఏ.డి.సి.పి ఎం.రాజారావు సోమవారం నిర్వహించారు. బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 60 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వ ద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడారు. సత్వరమే చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 27, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 07, కొట్లాటకు సంబంధించినవి 03, వివిధ మోసాలకు సంబంధించినవి 05, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 03, దొంగతనాలకు సంబంధించి 05, వివిధ సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 10 మొత్తం 60 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న డిసిపి, ఎడిసిపి ప్రసాద్, రాజారావు

6 నుంచి ఉరుసు ఉత్సవాలు : రావి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే హజరత్ కాలే మస్తాన్ షా అవులియా బాబా 134వ ఉరుసు ఉత్సవాలు జనవరి 6వ తేదీ నుంచి 10వ తేదీ గుంటూరులో జరుగనున్నాయని హజరత్ కాలే మస్తాన్ షావలి దర్గా ధర్మకర్త రావి రామ్మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విజయవాడలో ఉర్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే దైవం మస్తాన్ బాబా అని చెప్పారు. 134వ ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. చాందిని అలంకరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, అదే రోజు అన్నదానం, రాత్రి 11 గంటలకు సందల్ (గంధం) ఊరేగింపు కొనసాగుతుందని వివరించారు. 7న గంధం పంపిణీ, దీపారాధన, 8న ఆదివారం గ్యార్మి షరీఫ్(ఖురాన్ పఠనం), 9న చద్దర్లు (శేష వస్త్రాలు) ఫకీర్లకు పంచుతామని వివరించారు. ఉత్సవాల్లో చివరి రోజైన 10న బాబావారు ఆశీనులైన కుర్చీని యధాస్థానంలో ఉంచడంతో ఉత్సవాలు వైభవంగా ముగుస్తాయని తెలిపారు.

'ఆర్య వైశ్యులకు రక్షణ కరువు'

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు రక్షణ కరువైందని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో వరుసగా ఆర్యవైశ్యులపై జరుగుతున్న దాడులను సోమవారం ఓ ప్రకటనలో ఖండించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కడుతున్నామని చందాలు వసూలు చేయడం కాదని, ముందు ఆర్యవైశ్యులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. వ్యాపారాలపై అధికారుల దాడులు మరొక పక్కన పోలీసుల వేధింపులతో ఆర్యవైశ్యులను రాష్ట్ర వ్యాప్తంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. పొదిలి ఎస్సై స్థానిక ఆర్యవైశ్య వ్యాపారి అవినాష్‌ను అకారణంగా దుర్భషలాడి గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యులపై జరిగిన వరుస దాడులను టిడిపిలోని ఆర్యవైశ్య నేతలు ఎందుకు స్పందించడంలేదని, ఈ వైఫల్యాలకు కారణమైన హోమ్ మంత్రి అనిత వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

యూరియా కొరత లేదు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం డివిజన్ పరిధిలోని మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో యూరియా కొరత లేదని రైతులకు అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైలవరం మండలంలో పలు సొసైటీలు, గ్రోమోర్, ప్రైవేట్ షాపులలో మొత్తం 178 టన్నులు, జి కొండూరు మండలంలో 147 టన్నులు, ఇబ్రహీంపట్నం మండలంలో 38 టన్నులు యూరియా ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ కిరణ్ కుమార్ తెలిపారు. రెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా విద్యుత్ లైన్ ఏర్పాటు నిమిత్తం ఆర్డీఎస్ఎస్ వర్కు కారణంగా ఉదయం 10:30 నుండి సాయంత్రం 3:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నాయని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి వెంకటకృష్ణ రామారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బండి బాబు ఆర్థిక సౌజన్యంతో యుటిఎఫ్ ముద్రించిన స్టడీ మెటీరియల్ను మండలంలోని చిలుకూరు వారి గూడెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బండి బాబు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నే కుసుమకుమారి, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కే గంగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎం.రత్నకమల్, మైలవరం మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్న ప్రసాదానికి వితరణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

పెనుగంచిప్రోలులో దీక్షా స్వాములకు జరుగుతున్న అన్న ప్రసాద వితరణకు భవానిపురం వాస్తవ్యులు శ్రీ పోలిశెట్టి సందీప్ 20 క్వింటాళ్ల బియ్యం, ఒక క్వింటా కందిపప్పు, 90 కిలోల మంచి నూనె ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

మాట్లాడుతున్న కౌన్సిల్ సెక్రటరీ సుమలై

సేవా భావంతో వైద్యం చేయాలి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

పారామెడికల్ విద్యార్థులు వైద్యాన్ని సేవా భావంతో చూడాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ సెక్రటరీ బి.సుమలై సూచించారు. హాస్పటల్ నిర్వహణకు వైద్యులు ఎంత అవసరమో పారామెడికల్ కూడా అంతే అవసరమని ఆమె తెలిపారు. సూర్యారావు పేటలోని డాక్టర్ ఎంజె నాయుడు ఇన్స్టిట్యూట్ ఆఫ్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్‌లో రెండు సంవత్సరాల పారామెడికల్ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. సుమలై ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి హాస్పటల్లో పారామెడికల్ ఎంతో అత్యవసరమని తెలిపారు. ఒక రోగికి సంబంధించిన పూర్తి వివరాలను వైద్యుడికి వివరించి వైద్యం అందించడంలో పారామెడికల్ పాత్ర ఎంతో కీలకమని ఆమె సూచించారు. పారా మెడికల్ విద్యార్థులు సేవా భావంతో పని చేయాలని తెలిపారు. డాక్టర్ ఎంజె నాయుడు ఇన్స్టిట్యూట్ ఆఫ్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ హాస్పటల్ నిర్వహణకు పారామెడికల్ కీలకమని వారికి అన్ని అంశాలలో తగిన తర్ఫీదు ఇచ్చేందుకు రెండేళ్ల పారామెడికల్ కోర్సు ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి బ్యాచ్‌లో 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ఎంజే నాయుడు, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మాధవి మాట్లాడుతూ డిప్లమా ఇన్ ల్యాబ్ టెక్నాలజీ, డిప్లమా ఇన్ ఇమేజింగ్ టెక్నాలజీ, డిప్లమా ఇన్ రేడియో గ్రాఫిక్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ కార్డియాలజీ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్థీషియా టెక్నాలజీ, డిప్లమా ఇన్ సై రిలైజేషన్ టెక్నాలజీ కోర్సుల ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని ప్రతిభావంతులైన టెక్నీషియన్స్‌గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.